జనసేన ఆధ్వర్యంలో ఘనంగా అభయాంజనేయ స్వామి జయంతి వేడుకలు

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని చింతలపాలెం గ్రామంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు బుదిరెడ్డి చిన్నా ఆధ్వర్యంలో అభ యాంజనేయ స్వామి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా వేద పండితులు రాంబాబు గారి ఆధ్వర్యంలో తెల్లవారు నాలుగు గంటల నుండి అభిషేక పూజా కార్యక్రలు నిర్వహించడం జరిగింది అలాగే మధ్యాహ్నం 12 గంటలకు అన్న సమారాధన కార్యక్రమం రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన

శ్రీనివాసరావు చేతుల మీదగా ప్రారంభించారు భక్తులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పించారు ఈ కార్యక్రమంలో యువత పాల్గొని స్వామివారికి దర్శించుకుని తీర్థ ప్రసాదములు సేకరించారు.

సీఎస్ దోపిడీలపై సమగ్ర విచారణకు జరిపించాలి: బుద్ధ నాగ జగదీష్ డిమాండ్

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అతని కుమారుడు, అతని అనుచరుడు త్రిలోక్ కలిసి భోగాపురం పరిసర ప్రాంతాల్లో 800 వందల ఎకరాల భూ దందాపై సమగ్ర విచారణకు సిట్ వేసి తక్షణమే విచారణ జరిపించాలని, జవహర్ రెడ్డిని విధుల నుంచి తప్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మాజీ శాసన మండల సభ్యులు బుద్ద నాగ జగదీశ్వరరావు కేంద్ర ఎన్నికల కమిషన్ ను డిమాండ్ చేశారు. శనివారం పార్లమెంట్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఏడాది ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ జీవో 596న అడ్డం పెట్టుకొని డి పట్టా భూములకు ఫ్రీ ఓల్డ్ అనుమతులు తీసుకొని తరువాత తమ బినామీల పేరట రిజిస్ట్రేషన్ చేయిస్తున్న విషయాన్ని బయటపడిన ఇటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ గాని ఉత్తరాంధ్ర మంత్రులు నోరు మెదకకపోవడం విడ్డూరంగా ఉందని నాగ జగదీష్ అన్నారు. విశాఖను రాజధానిగా చేస్తామని ప్రభుత్వ ప్రకటనతో అక్రమాలకు భూదందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, బిల్డ్ ఏపీ పేరుతో 6,116 ఎకరాల భూమిని దళితులు భూములు సన్న కారు చిన్న కారు రైతులు జిరాయితి భూములు కారు చౌక కొనుగోలు చేసి వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు కోట్లాది రూపాయల సంపాదించడానికి బలితెగించారని, అప్పటి పాచిక పారడంతో పేదల భూములను లాక్కునేందుకు చట్టం 2023 తీసుకొని వచ్చారని, బడుగు బలహీన హరిజన గిరిజన భూములను లాక్కునేందుకు ద్వారాలు తెరిచారని నాగ జగదీష్ వైసీపీ ప్రభుత్వం మండిపడ్డారు. అండతో వేల కోట్లు రూపాయలు విలువైన భూములనుఅన్యాక్రాంతమవుతున్నాయని, విశాఖ అభివృద్ధి అంటే ప్రభుత్వ భూములను కబ్జా చేయడమేనా నాగ జగదీష్ జగన్ రెడ్డిని ప్రశ్నించారు. విశాఖపట్నంలో ఋషికొండ, దర్భండ, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయని, పత్రికల్లో మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయని ప్రభుత్వం పేదల భూములను కాపాడవలసిన ప్రభుత్వ పెద్దలే భూకబ్జాదారులుగా మారారని, ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పైనే భూకంభకోణాల ఆరోపణ వస్తే వాటిపై విచారణ జరపవలసిన విశాఖ జిల్లా కలెక్టర్ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తు న్నారని, అలాంటివి జరగలేదని, గత ఐదు సంవత్సరాలు నుండి జిల్లా కలెక్టర్ గా ఎటువంటి బదిలీలు లేకుండా అధికార పక్షానికి దోపిడీకి సహకరిస్తూ ఉన్నందునే స్థానభ్రంసం కాకుండా ఉండగలుగు తున్నాడని నాగ జగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు మాట్లాడుతూ.కడప నుంచి ఎవరో వచ్చి శ్రీకాకుళం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేత మంత్రి ధర్మాన ప్రసాదరావు గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం జరుగుతున్న భూ కుంభకోణాలకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా గా ఉన్నప్పుడు 1970లో అన్నవరం రెవెన్యూ పరిధిలో మా తాత ముత్తాతలు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో జీడి, మామిడి, నీలగిరి తోటలు వేసుకుని జీవిస్తున్నామని, తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూములను తాము ఎవరికీ అమ్మలేదని, రైతాంగం స్పష్టం చేయడం చూస్తుంటే అధికారుల దోపిడీ ఏ స్థాయిలో ఉందో దీన్ని బట్టి అర్థమవుతుందని, రెవెన్యూ అధికారులు కాపాడవలసింది పోయి, కంచె చేను మేసినట్లు జవహర రెడ్డి అతను బినామీలు తీరు కనపడుతుందని, కావున దీనిపై సమగ్ర విచారణకు తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించి సాగులో ఉన్న బడుగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణ బాబు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర - నక్కపల్లి : మండలంలో శనివారం నక్కపల్లి ఉద్దండ పురం వెంపాడు తదితర గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నక్కపల్లిలో శ్రీ ఆంజేయస్వామి ఆలయం వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజులు జరిగాయి. ఈ మేరకు వైకాపా నాయకులు వీసం రామకృష్ణ టీడీపీ నాయకులు కొప్పిసెట్టి వెంకటేష్ తదితరులు స్వామి వారిని దర్శించుకొని త్రీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

యలమంచిలి : హనుమాన్ జయంతిని పురస్కరించుకొని శనివారం ప్రతి గ్రామంలోనూ జయంతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. హనుమాన్ విగ్రహం ఉదయం 6 గంటల నుండి ప్రత్యేక పూజలు ఆచరించి అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా యలమంచిలి రామ్ నగర్ సమీపంలో గల టిట్కో కాలనీలో వేంచి ఉన్న హనుమాన్ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు జరిపి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. టిడ్కో కాలనీలో వేంచి ఉన్న హనుమాన్కి 5 తులాల వెండి నామాలు అనకాపల్లికి చెందిన వ్యాపారవేత్త అరేపు సాయినాథ్ బహుకరించారు. ఇదేవిధంగా యలమంచిలి తులసి నగర్ లో పంచముఖ ఆంజనేయ స్వామి, కొత్తపాలెం అభయ ఆంజనేయస్వామి, సోమలింగపాలెం, తేరువుపల్లి మండలంలో పలుచోట్ల హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి అన్న సందర్భంగా నిర్వహించారు.

దేవరాపల్లి : మండలంలో రైవాడ గ్రామంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామా ప్రజలంతా శ్రీ కార్యసిద్ధి హనుమంతుడును దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్త దుక్కా ఈశ్వరరావు నాగమణి దంపతులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ జయంతి వేడుకలో రైవాడ సర్పంచ్ లక్ష్మి నాయుడు,మాజీ సర్పంచ్ కిష్ణవేణి నానాజి,వైస్ ఎమ్ పిపి ఉగ్రోకుల గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ : మండలంలోని వీరభద్రపేట గ్రామం లో ఆంజనేయస్వామి మూడవ వార్షి కోత్సవం సందర్భంగా ఆలయం వద్ద గ్రామస్తులు ఆధ్వర్యంలో భారీ హెూమం నిర్వహించారు భక్తులు స్వామివారిని ఉదయం నుండి దర్శించు కొని ప్రత్యేక పూజలు చేసారు గ్రామంలో మధ్యా హ్నం భారీ అన్నసామారాధన నిర్వహించారు. ఈ సమారాధనలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదాలు స్వీకరించారు అలాగే హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాలలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



యస్.రాయవరం : మండలంలో ఆంజనేయస్వామి జయంతి ఘనంగా జరిగింది. దార్లపూడి ధర్మవరం తిమ్మాపురం ఎస్. రాయవరం తదితర గ్రామాల్లో ఆంజనేయ స్వామి జయంతి సందర్భంగా ఆలయం కు భక్తులు వచ్చి దర్శించుకున్నారు. భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఎస్ రాయవరంలో స్వామివారిని పాయకరావుపేట వైసిపి అభ్యర్థి కంబాల జోగులు దర్శించుకున్నారు.

ఈనెల 15, 16, 17లలో ఏలూరులో జరిగే రైతు కూలీ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి : రైతు కూలీ సంఘం

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : రైతాంగ, గిరిజన, పీడిత ప్రజల హక్కుల కోసం గత 4 దశాబ్దాలుగా రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర మహాసభలు జూన్ 15, 16, 17 తేదీలలో ఏలూరులో జరుగుతున్నాయి. ఈ మహాసభలకు జిల్లాలోని రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులు పేద ప్రజానీకమంతా తరలివచ్చి విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ రావు పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ అనకాపల్లి జిల్లా క్వారీ క్రషర్స్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనకాపల్లి నెహ్రూ చౌక్ జంక్షన్ లో అంబేద్కర్ విగ్రహం వద్ద కార్మిక, రైతు కూలీ సంఘాల నాయకులు గోడపత్రికను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యదర్శి కోన మోహన్ రావు మాట్లాడుతూ గత 70 ఏళ్లుగా ప్రభుత్వాలు ఎన్ని మారుతున్నా, రైతుల భూమి, సాగునీటి సమస్యలను పరిష్కరించలేదని, వ్యవసాయదారిత పరిశ్రమలైన షుగర్, జ్యూట్ ఫ్యాక్టరీలను మూసి వేస్తూ, రైతాంగం పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను దక్కనివ్వకుండా, విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల పై పెత్తనాన్ని బహుళ జాతి, కార్పోరేట్ కంపెనీలకు కట్టబెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెడుతున్నారు. దీని ఫలితంగా గ్రామీణ ప్రజలు పొట్ట చేతపట్టుకొని పోయి, పట్టణాల్లో వలస కూలీలుగా మారుతున్నారు. దేశ సంపదలైన అడవులను, భూములను , ఖనిజాలను, ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్లకు కారు చౌకగా కట్టబెడుతున్నారు. పాలకుల ఈ మోసపూరిత దోపిడీ విధానాలపై రైతాంగం, కార్మికులు ఐక్యంగా పోరాడాలని, ఈ కృషిలో భాగంగా జరుగుతున్న రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్)రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ సభ్యులు బి.జగదీశ్వరరావు, మరిసా సతీష్, క్వారీ కార్మిక సంఘం నాయకులు గడి.సూర్యారావు, ఎస్.సూరిబాబు, డి.జగ్గారావు, సిహెచ్ రమేష్, గొర్రపల్లి సన్యాసి రావు పాల్గొన్నారు.

ఘనంగా గవిరెడ్డి రామానాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చీడికాడ : మండలంలోని అప్పలరాజుపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు సత్యనారాయణమూర్తి ఆయనకు పుష్పగుచ్చాము ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు భారీ స్థాయిలో నాయకులు కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో పలువురు యువకులు కార్యకర్తలు రక్తదానం చేశారు నాలుగు మండలాల నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.

పోలీసు శాఖలో పనిచేయడం గొప్ప అదృష్టం

విశాలాంధ్ర - యలమంచిలి : పోలీసు విభాగంలో విధులు నిర్వర్తించి, ఉద్యోగవిరమణ పొందిన ఎస్ఐ కె. వెంకట రావుని జిల్లా ఎస్పీ కేవీ. మురళీ కృష్ణ ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా కె.వెంకటరావు మాట్లాడుతూ పోలీస్ శాఖలో అంకితభావంతో సుదీర్ఘ కాలం పాటు విధులు నిర్వహించామని అన్నారు. విధి నిర్వహణలో క్రమశిక్షణతో ఎక్కడ రాజీ పడకుండా ఉద్యోగ బాధ్యతలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రజలకు నేరుగా సేవలు అందించే పోలీసు ఉద్యోగం ఒత్తిడితో కూడుకున్నప్పటికీ, ఈ శాఖలో పనిచేయడం గొప్ప అదృష్టంగా భావించలన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

విశాలాంధ్ర - కే కోటపాడు : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని భోజన నిర్వాహకులకు ఎంఈఓలు కే సత్యనారాయణ డివిడి ప్రసాద్ సూచించారు. పోషక విలువలతో కూడిన మధ్యాహ్న భోజనం అందించే లక్ష్యంతో శనివారం భోజన నిర్వాహకులకు స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్లో శిక్షణ ఇచ్చారు. రుచిగా వండే నిర్వాహకులకు బహుమతులు అందించారు. విద్యార్థులకు పోషక విలువలున్న ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎంపీడీవో బివిఎస్ఎస్ పట్నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ రిసోర్స్ పర్సన్ వరలక్ష్మి, మధ్యాహ్నం భోజన పరిశీలకులు కే రామలింగేశ్వర రావు, ఉపాధ్యాయ యూనియన్ ప్రతినిధులు శ్రీనివాసరావు, పోతల నాయుడుబాబు, సతీష్ స్థానిక హెచ్ఎం పద్మావతి, ఇఓఆర్డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలకు ప్రతివారం పే స్లిప్పులు ఇవ్వాలి

విశాలాంధ్ర - మాడుగుల : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు ఇరట నరసింహమూర్తి డిమాండ్ చేశారు. శనివారం మాడుగుల మండలం కాశీపురం పంచాయతీలో పెదకూర్మనాదపురం, ద్వారకానగర్, చినకూర్మ పని ప్రదేశాలలో పర్యటించి కూలీలతో మాట్లాడారు. పని చేస్తున్న ఉపాధి కూలీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోజుకు 300 రూపాయలు కూలి ఇస్తున్నామని చెప్పినా కూలీలకు అమలు కావడం లేదన్నారు. ఎవరు ఎంత కూలి పడుతుందో తెలుసుకునే విధంగా గతంలో పేస్లిప్లు ఇచ్చేవారు ఇప్పుడు ఇవ్వడం లేదన్నారు. ఎండవేడికి ప్రభుత్వం ఉపాధి కూలీలకు టెంట్లు ఏర్పాటు చేసి మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలని 30 శాతం వేసవి అలవెన్సు ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకి ఒకసారి పని చేసిన కూలి డబ్బులు ఇవ్వాలని పని ప్రదేశంలో మెడికల్ కిట్టు పెట్టాలని సంవత్సరానికి ప్రతి కుటుంబానికి 200 రోజులు పని దినాలు కల్పించి రోజు కూలీ 600 ఇవ్వాలని పని ప్రదేశంలో కూలీలు దురదఅష్టవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయలు ఆ కుటుంబానికి ప్రభుత్వమే ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎరుకునాయుడు, తలుపులునాయుడు. జోగా కృష్ణారావు, నక్కని కోటేశ్వరరావు, నెల్లూరు శ్రీను, నెల్లూరు పోతురాజు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అర్ధరాత్రి పిడుగులతో కూడిన గాలివాన విద్యుత్‌కు అంతరాయం

విశాలాంధ్ర - కే కోటపాడు : గత వారం రోజుల నుండి ఎండలు మండిపోయి ఉక్క పోతతో ఉన్న వాతావరణం శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా వాతావరణం చల్లబడింది. పిడుగులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించింది. రెండు మూడు గంటలసేపు ఆగకుండా పిడుగులు పడుతూనే ఉన్నాయి. ఉదయం విద్యుత్ సిబ్బంది గ్రామాల వెంట పరుగులు తీశారు. పిడుగులు దెబ్బకు కే కోటపాడు లో ఉన్న 33 కెవి సబ్ స్టేషన్కు సరఫరా అవుతున్న విద్యుత్తుకు అంతరాయం ఏర్పడింది. గ్రామాల్లో ఉన్న వ్యవసాయ విద్యుత్ ట్రాన్స్ఫర్మర్లు కాలిపోయాయి. విద్యుత్తు వైర్లకు వాడే పింగాణి డిస్కులు పిన్నులు దెబ్బతున్నాయి. కొన్ని గ్రామాల్లో విద్యుత్ వైర్లపై చెట్లు విరిగి పడటంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. శనివారం రోజంతా ఇళ్లకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. విద్యుత్ సరఫరా అంతరాయంతో ఎప్పుడు కరెంటు వచ్చేది చెప్పలేమని ఏఈ సుధాకర్ తెలిపారు.

భూహక్కులకై నిరంతరం పోరాటాలు చేసిన యోధుడు లగుడు ఎర్రమ్మ నాయుడు

జిల్లా సీపీఐ కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ

విశాలాంధ్ర - గొలుగొండ : గిరిజన మైదాన ప్రాంతాల్లో భూహక్కుల కై నిరంతరం పోరాటాలు చేసిన యోధుడు దివంగత భారత కమ్యూనిస్టు పార్టీ నేత గొలుగొండ మాజీ ఎంపీపీ లగుడు ఎర్రమ్మ నాయుడు అని అనకాపల్లి జిల్లాసిపిఐ పార్టీ జిల్లా కార్య దర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామానాయుడు పేర్కొన్నారు. గొలుగొండ మండలం కృష్ణా దేవి పేట గ్రామంలో లగుడు ఎర్రమ్మ నాయుడు స్థూపం వద్ద 11వ వర్ధంతి కార్యక్రమం సిపిఐ పార్టీ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రమనాయుడు నిరంతరం పేదల పక్షాన నిలబడి వారి సమస్యలు పరిష్కరించేందుకే ముందుండేవారని ఈ సందర్భంగా కొనియాడారు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూనే భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసంఎనలేని కృషి చేశారని అన్నారు. దీనిలో భాగంగానే సిపిఐపార్టీ ఆధ్వర్యంలో రష్యాలో జరిగిన సమావేశంలో కూడా పాల్గొన్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఎల్.వి .రమణ మాజీ మండల పార్టీ కార్యదర్శి లగుడు శ్రీను. సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు రాధాకృష్ణ, మండల పార్టీ కార్యదర్శి మేక భాస్కరరావు. జిల్లా కార్యవర్గ సభ్యులు జి గురు బాబు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా సాగేందుకు అందరూ సహకరించాలి : ఎస్పీ మురళీకృష్ణ

విశాలాంధ్ర - నర్సీపట్నం : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 4న జరగబోయే ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు అన్ని వర్గాలు సహకరించాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ కెవి మురళీ కృష్ణ కోరారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు కు అనకాపల్లి జిల్లా ఎస్పీ మురళి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నర్సీపట్నం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల కోడ్ ఉన్నందున ఎన్నికల కమిషన్ నిబంధనలను అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా అభ్యర్థులు వారి ప్రతినిధులు ఇటువంటి సభలు, సమావేశాలు, ర్యాలీలు నిర్వహించరాదని తెలిపారు. హింస, అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంకు భంగం కలిగిస్తే ఉపేక్షించేది లేదని, ప్రజలను రెచ్చగొట్టే సందేశాలు, నిరాధారమైన ఆరోపణలను సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయకూడదన్నారు. సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ముగిసే వరకు అన్ని చోట్ల పోలీస్ ఆక్ట్ 30 మరియు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. నర్సీపట్నం డి.ఎస్పి మోహన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుండి అన్ని రాజకీయ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నియోజవర్గంలో సుమారు 150 వాహనాలు సీజ్

విశాలాంధ్ర - యలమంచిలి : నియోజవర్గంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని సీఐ గఫూర్ అన్నారు. శనివారం యలమంచిలి మండలం పెద్దపల్లి గ్రామంలో ఉదయం నుంచి కార్డెన్ సెర్చ్ చేపట్టిన పోలీసులు అనేక వాహనాల రికార్డుల తనిఖీ చేసి సుమారు 31 వాహనాలు సీజ్ చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించామన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కార్డెన్ సెర్చ్ ద్వారా నియోజవర్గంలోని నాలుగు మండలంలో సుమారు 150 వాహనాలు సీజ్ చేయడం జరిగిందని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడనున్న సందర్భంగా గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే సర్కిల్ పరిధిలో అన్ని మండలాలు ముమ్మర తనిఖీలు, చేసి ప్రజలకు, నాయకులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేశామని అన్నారు. కౌంటింగ్ రోజున ఎటువంటి రెచ్చగొట్టే చర్యలు, కవ్వింపు చర్యలకు పాల్పడకూడదని తెలిపారు. ఈ సెర్చ్ ఆపరేషన్లో టౌన్ ఎస్ఐ పాపి నాయుడు, రూరల్ ఎస్ఐ సింహాచలం, ట్రాఫిక్ ఎస్ఐ రామకృష్ణ, మునగపాక ఎస్ఐ ప్రసాదరావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫొటోరైటప్: మాడుగుల-2. మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

ప్రశాంత ఓటింగ్ కౌంటింగ్‌కు సహకరించాలి

విశాలాంధ్ర - మాడుగుల : ఈ నెల 24న జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని జిల్లా ఎస్పీ కేవీ.మురళీకృష్ణ కోరారు. మాడుగుల శ్రీకన్యకా పరమేశ్వరి ఫంక్షన్ హాల్‌లో శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో వ్యవహరించి, జిల్లాలో ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందుకు సహకారం అందించినందుకు గాను అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. అదే విధమైన సంయమనం, సహకారం కౌంటింగ్ ముగిసే వరకు పాటించాలని తెలియజేశారు. కౌంటింగ్ కు ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ ఆక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ, పెన్ పేపర్ మొదలగు వాటిని అనుమతించరని తెలిపారు. కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, మందుగుండు సామాగ్రిని కాల్చకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని సూచించారు. ఎవరైనా ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, కె.కోటపాడు సీఐ స్వామినాయుడు, వి.మాడుగుల ఎస్సై దామోదర్ నాయుడు, చీడికాడ ఎస్సై నారాయణరావు, కె.కోటపాడు ఎస్సై లక్ష్మీనారాయణ, దేవరపల్లి ఎస్సై నాగేంద్ర, మండల రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి రామ్‌కీ ఫౌండేషన్ కృషి

విశాలంధ్ర - అచ్యుతాపురం : మత్స్యకారుల అభివృద్ధికి రామ్‌కీ ఫౌండేషన్ కృషి చేస్తుందని రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్) కే. రవిశంకర్ అన్నారు. శనివారం రీ సస్టైనబులిటీ లిమిటెడ్ ఆర్థిక సహకారంతో రామ్‌కీ ఫౌండేషన్ అమలు చేస్తున్న మత్స్యకారుల జీవనోపాదుల కార్యక్రమంలో భాగంగా కొండకర్ల అవ, వాడరేవుపల్లి గ్రామాలకు చెందిన 16 మంది మత్స్యకారులకు 16 టీవీఎస్ ద్విచక్ర వాహనాలను అందజేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు పట్టుకునే చేపలను గ్రామాలకు తీసుకుని వెళ్లి అమ్ముకొనుటకు ద్విచక్ర వాహనాలను, వర్షాకాలంలో వలలు బాగుచేసుకొనుటకు , దాచుకొనుటకు షెడ్ ని నిర్మించామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సస్టైనబిలిటీ లిమిటెడ్ జనరల్ మేనేజర్ (హెచ్ ఆర్) కే. రవిశంకర్ గారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రీ సస్టైనబిలిటీ రామ్ కి ఫౌండేషన్ మత్స్యకారులకు 31 ద్విచక్ర వాహనాలు, నాలుగు చేపల వేట పడవలు, చేప పిల్లల కొనుగోలుకు అవసరమైన ఆర్థిక సహాయం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ కీ ఫౌండేషన్ అధ్యక్షులైన ఎం.వి.రామిరెడ్డి, మాట్లాడుతూ మత్స్యకారులు సంపాదించిన డబ్బుతో కొంత మొత్తాన్ని భవిష్యత్తు అవసరాలకు, పిల్లల చదువుల కొరకు దాచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సి డబ్ల్యూ ఎం పీ స్థానిక హెడ్ కే. రవి కుమార్, రామ్‌కీ ఫౌండేషన్ డిప్యూటీ హెడ్ కే.శ్రీకాంత్, సిఎస్ ఆర్ మేనేజర్ సిహెచ్. మహేంద్ర బాబు, సీనియర్ ఎగ్జిక్యూటివ్ కే. శ్రీనివాసరెడ్డి, సిబ్బంది, మత్స్యకార సంఘ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్ఈసీఎస్ ఎం.డి శ్యామలపై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు

విశాలాంధ్ర - కశింకోట : హైకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసిన ఆర్.ఈ.సి.ఎస్ ఎం.డిగా, రాజీవ్ గాంధీ పాలిటెక్నిక్ కరస్పాండెంట్ గా వ్యవహరిస్తున్న విశాఖపట్నం జిల్లా సహకార ఆడిట్ అధికారి ఎం. శ్యామల పైన హైకోర్టులో కోర్టు- దిక్కరణ పిటిషన్ దాఖలు చేశానని, కళాశాల పూర్వపు ప్రిన్సిపల్ డాక్టర్ బి.ఉమా శంకర్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోర్టు ఉత్తర్వులు చూపిస్తూ ఉమా శంకర్ మాట్లాడారు. ఆనాటి ఎం.డి రామ కృష్ణంరాజు, అధికారిక చైర్మన్ ఎం. శ్యామల, నిధుల దుర్వినియోగం, అక్రమ ఉద్యోగభర్తీ వంటి విషయాలలో సహకరించని కారణంగా, అనధికార మౌఖిక ఆదేశాలతో నాకు సగం జీతం జారీ చేస్తున్న వారిని నేను ప్రశ్నించడంతో, నాపైన ఆర్థిక ఆరోపణలు మొదలయ్యాయి అని ఉమా శంకర్ తెలిపారు విద్యా చట్టం ప్రకారం, ప్రైవేటు పాలిటెక్నిక్ వ్యవహారాలపై దర్యాప్తుకు ఆదేశించే అధికారం, నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే అధికారం సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ వారిది కాగా, డిప్యూటీ రిజిస్ట్రార్ హెూదా కలిగి సహకార శాఖకు చెందిన వీరు, వారికున్న పలుకుబడితో అదే డిప్యూటీ రిజిస్ట్రార్ హెూదా గల జిల్లా సహకార అధికారి వారితో సహకార చట్టం ప్రకారం దర్యాప్తు చేయించారని, ఆర్థిక పాలనా పరమైన అంశాలలో

సంపూర్ణ అధికారం, చెక్కు పవర్ ఎం.డి ది అయినా అకడమిక్ విషయాలు పర్యవేక్షించే నన్ను బాధ్యుడిని చేస్తూ పక్షపాత నివేదిక సమర్పించేలా కుట్రలు పన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు., నివేదికను జనరల్ బాడీ సమావేశంలో చర్చించకుండా 19 ఏప్రిల్ 2021 నాడు నన్ను సస్పెండ్ చేశారని అన్నారు. అంతర్గత విచారణ పేరుతో నియ మాలకు వ్యతిరేకంగా, ఆరోపణలకు సాకులుగా పేర్కొన్న నా కింది స్థాయి ఉద్యోగులు అయిన ఇంగ్లీష్ లెక్చరర్ బి. జగన్మోహిని, విభాగాధిపతి సరగడం గణేష్ లను ప్రభుత్వ ఉద్యోగులు, న్యాయవాదులు కాకపోయినా విచారణ అధికారి, ప్రెజెంటింగ్ అధికారులుగా నియమించారని తెలిపారు. ఏ ఉద్యోగి వాంగ్మూలం ఆధారంగా నాపైన ఆరోపణలు నమోదు చేశారో, ఆ ఉద్యోగి స్వయంగా, వైస్ ప్రిన్సిపాల్ కర్రీ శివ బలవంతంగా వాంగ్మూలం రాయించారు అని దర్యాప్తు సమయంలో అంగీకరించినా: నాకు విఛారణ సమయంలో, సంబంధిత అధికారులను క్రాస్ ఎగ్జామినేషన్ చేసే అవకాశం ఇవ్వలేదు అన్నారు. న్యాయవాది సేవలు ఉపయోగించుకునే అవకాశం కూడా ఇవ్వకుండా, నా పైన ఆరోపణలు వాస్తవం అని నిర్ధారించి, అధికారం లేకపోయినా నన్ను ఉద్యోగం నుంచి తొలగిస్తూ 6-జూన్ 22 వ తేదిన ఉత్తర్వులు జారీ చేశారని తెలిపారు. నాకు జరిగిన అన్యాయాన్ని ఎదిరించి నా నిజాయితీ ని నిరూపించుకోవాలన్న సంకల్పంతో నాకు న్యాయం జరగాలని కోరుకుంటూ ఉన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ వేశానన్నారు . నా నిజాయితీని గుర్తించిన హైకోర్టు న్యాయమూర్తి నన్ను ఉద్యోగం సెలవిచ్చి ప్రక్రియలో చట్టాల ఉల్లంఘన రాజ్యాంగం లోని సహజ న్యాయ సూత్రాల ఉల్లంఘన జరిగిందని తొలగింపు ఉత్తర్వులకు మనుగడలో ఉండటానికి అర్హత లేదని వ్యాఖ్యానిస్తూ సదరు తొలగింపు ఉత్తర్వులను రద్దు చేస్తూ 27 ఫిబ్రవరి 24న తీర్పు ఇచ్చారన్నారు. ఆ తీర్పు అమలు పరచాలని ఎండి శ్యామలను వినతిపత్రం సమర్పించి అడిగిన, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేసిన నేటి వరకు నన్ను విధుల్లోకి తీసుకొని కారణంగా శ్యామలపై కోర్టు దగ్గర కింద పిటిషన్ దాఖలు చేశానని మీడియాకు తెలిపారు.